ప్రజాశక్తి
శనివారం 16 ఆగస్టు 2025
8 పేజీలు


విశాఖపట్నం


అనకాపల్లి

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రులు సత్యప్రసాద్, అనిత
- విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఘనంగా సంబరాలు
- వాడవాడలా ఎగిరిన జాతీయ జెండా


విశాఖలో జెండా ఎగురవేస్తున్న మంత్రి సత్యప్రసాద్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ, అనకాపల్లి విలేకరులు

విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా సాగాయి. వాడవాడలా జాతీయ జెండా ఎగిరింది. స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను, నాటి పోరాటాలను, మహనీయుల త్యాగాలను వక్తలు వివరించారు. విశాఖపట్నంలో జరిగిన వేడుకలకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఎ.సత్యప్రసాద్, అనకాపల్లిలో జరిగిన వేడుకలకు హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సందేశాలిచ్చారు. వేడుకల్లో భాగంగా తలపెట్టిన సాంస్కృతిక సంబరాలు అబ్బురపరిచాయి. శకటాలు ఆకట్టుకున్నాయి.

విశాఖ నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మంత్రి సత్యప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పరేడ్ కమాండర్ జెడ్.విజయ్ కుమార్ సారథ్యంలో మార్చ్ ఫాస్ట్ మొదలు కాగా పోలీస్ సిబ్బంది, ఎన్‌సిసి క్యాడెట్లు కవాతు నిర్వహించారు. వారి నుంచి మంత్రి, వేదికపై ఆశీనులైన ఇతర అతిథులు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతి విశేషాలను మంత్రి సత్యప్రసాద్ తెలియజేశారు.


కళారూపాలతో ఆకట్టుకున్న విద్యార్థులు

జిల్లాను మరింత పురోగతి దిశలో పయనింపజేసేందుకు ప్రభుత్వం, అధికార యంత్రాంగం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతిబింబించేలా జిల్లాలోని వివిధ శాఖల ఆధ్వర్యంలోని ప్రగతిని తెలియజేస్తూ ఎనిమిది శకటాల ప్రదర్శన నిర్వహించారు. అదేవిధంగా వివిధ సంక్షేమ పథకాల కింద రూ.214.99 కోట్ల నగదు ప్రోత్సాహకాలను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన 375 మంది అధికారులకు మంత్రి సత్యప్రసాద్ చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, వివిధ విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిగతా 2లో..



అనకాపల్లిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి అనిత

పెద్దేరు నుంచి నీరు విడుదల

వార్త 8లో..

ఆధునిక హంగులతో కలెక్టరేట్ ముఖద్వారం

వార్త 2లో..

స్వాతంత్ర్యోద్యమ ఫలాలు అందరికీ అందాలి

వార్త 3లో..

జాయ్ జమీమా మరోసారి అరెస్టు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ హనీ ట్రాప్ కేసులో తాజాగా మరో కేసు వెలుగులోకి వచ్చింది. జాయ్ జమీమాపై ఎంవిపి పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. తన అందచందాలు, మాయ మాటలతో వల వేసి లోకల్ నుంచి ఎన్ఐఆర్‌ల వరకు బుట్టలో వేసుకుని, భారీగా డబ్బులు గుంజిన జాయ్ జమీమాను మరోసారి ఎంవిపి పోలీసులు గురువారం రాత్రి అరెస్ట్ చేశారు. నగరంలో పలు పోలీసు స్టేషన్లలో జమీమాపై గతంలో నాలుగు కేసులు నమోదయ్యాయి. ఆ కేసుల్లో ఆరోపణలు రుజువు కావడంతో ఆమెను విశాఖ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే ఈ కేసుల్లో పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమె ఈ మధ్యే బెయిల్‌పై విడుదలైంది. అయితే పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఓ వ్యక్తిని మోసగించిన కేసులో ఎంవిపి పోలీసులకు మళ్లీ ఫిర్యాదు అందింది. దీంతో వారు ఆమెను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

గల్లంతైన ఒడిశా యువకుని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ: విశాఖ ఆర్కే బీచ్‌లో గురువారం సాయంత్రం గల్లంతైన ఒడిశా యువకుడు గోవింద (26) మృతదేహం శుక్రవారం మధ్యాహ్నం బీచ్‌రోడ్‌లోని అంబికా సీ గ్రీన్ ప్రాంతానికి కొట్టుకువచ్చింది. యువకుని మృతదేహాన్ని గుర్తించిన మెరైన్ పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం విశాఖ కెజిహెచ్‌కు తరలించారు. ఒడిశాకు చెందిన గోవింద పెందుర్తి ప్రాంతంలోని ఫ్రాన్స్ కంపెనీలో వర్కర్‌గా పనిచేస్తున్నాడు. సికింద్రాబాద్‌కు చెందిన ఐదుగురు సభ్యుల బృందం సింహాచలం ఏరియాకు పెళ్లి నిమిత్తం వచ్చి అక్కడి నుంచి గురువారం సాయంత్రం ఆర్కే బీచ్‌కి వచ్చింది. ఈ క్రమంలో ఆర్కే బీచ్‌లోని అలల తాకిడికి టి.వసంత (58), సాయికృష్ణ సముద్రంలో అలల మధ్య చిక్కుకుపోగా వారిని రక్షించేందుకు సముద్రంలోకి వెళ్లిన గోవింద గల్లంతయ్యాడు. ఈ ప్రమాదంలో టి.వసంత మృతి చెందగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాయికృష్ణ ఆరోగ్యం నిలకడగా ఉంది.

మద్దిలపాలెంలో బస్సు ఎక్కుతున్న మహిళలు


మహిళా సాధికారతే లక్ష్యం

- స్త్రీ శక్తి పథకం ప్రారంభంలో మంత్రులు, ఎమ్మెల్యేలు
- తొలిరోజు ఉచిత ప్రయాణాలు చేసిన మహిళలు

వార్త 6లో..

మొదటి పేజీ తరువాయి..

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి

శకటాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి. జ్ఞానాపురం సేక్రెడ్ హార్ట్స్, నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పద్మనాభం కెజిబివి స్కూల్ విద్యార్థులు, తగరపువలస కేథరిన్ పాఠశాల విద్యార్థులు, పెందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, విశాఖ వ్యాలీ విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేశారు.


జివిఎంసిలో..


విఎంఆర్‌డిఎలో..

శకట విజేతలు వీరే..

సంక్షేమానికి, అభివృద్ధికి అద్దం పడుతూ సాగిన శకటాల ప్రదర్శనలో గృహ నిర్మాణ శాఖ ఏర్పాటు చేసిన శకటం ప్రథమం స్థానం దక్కించుకుంది. రెండో స్థానంలో జివిఎంసి శకటం, మూడో స్థానంలో సమగ్ర శిక్షా, విద్యాశాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన శకటం నిలిచాయి. పిఎం సూర్యఘర్ అంశాన్ని వివరిస్తూ ఎపిఇపిడిసిఎల్ ఏర్పాటు చేసిన శకటం ప్రోత్సాహక బహుమతి గెలుచుకుంది.

ఎన్‌టిఆర్ స్టేడియంలో ఎగిరిన త్రివర్ణ పతాకం

అనకాపల్లిలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో మహనీయులు, దేశభక్తుల వీరోచిత పోరాటాలు, నిస్వార్థ త్యాగాలతో స్వేచ్ఛా భారతావని దక్కిందన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా కుల, మత, భాష, ప్రాంతాలకు అతీతంగా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అంకితం కావాలన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ముందుకెళ్తున్నట్టు తెలిపారు. చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో మూతపడ్డ అన్న క్యాంటీన్లను తెరిపించామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లాలో 1218 ప్రదేశాల్లో 4107 సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. పేదరిక నిర్మూలనలో భాగంగా 53 వేల నిరుపేద కుటుంబాలను గుర్తించి పి 4 విధానంలో వారిని పేదరికం నుంచి బయటకు తీసుకురానున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి, ఎస్‌పి తుహిన్ సిన్హా, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణరావు, అనకాపల్లి, నర్సీపట్నం రెవెన్యూ డివిజినల్ అధికారులు షేక్ ఆయిషా, వివి.రమణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, డిసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యన్నారాయణ, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

జివిఎంసిలో..

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, కార్పొరేటర్లు, జివిఎంసి అధికారులు, ఉద్యోగులతో కలిసి జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత వారు జివిఎంసి కార్యాలయ సమీపాన ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రతిభ కనబరిచిన పలువురు అధికారులకు, ఉద్యోగులకు, అలాగే విశాఖ నగర అభివృద్ధికి సహకరిస్తున్న పలు స్వచ్ఛంద సంస్థలు, నివాసిత సంక్షేమ సంఘాలు, బ్యాంకులకు ప్రశంసా పత్రాలను అందించి, అభినందించారు.

విఎంఆర్‌డిఎలో..

విఎంఆర్‌డిఎ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కమిషనర్ కెఎస్.విశ్వనాథన్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజినీర్ వినయ్ కుమార్, ఎస్టేట్ అధికారి దయానిధి, ప్రధాన గణాంకాధికారి హరిప్రసాద్, పర్యవేక్షక ఇంజినీర్లు భవానీ శంకర్, మధుసూదనరావు, డిఎఫ్ఒ సుజాతా శివానీ పాల్గొన్నారు.

ఆధునిక హంగులతో కలెక్టరేట్ ముఖద్వారం

ప్రజాశక్తి -విశాఖకలెక్టరేట్ : ఆధునిక హంగులతో కూడిన విశాఖపట్నం కలెక్టరేట్ ముఖద్వారాన్ని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. పాత గేటు స్థానంలో కొన్ని రకాల మార్పులు చేసి రూ.80లక్షల వ్యయంతో దీన్ని ఇటీవల నిర్మించారు. విద్యుదీకరణ,సిసి కెమెరాలు,ప్రత్యేక సెక్యూరిటీ గదులు,ఇన్ -ఔట్ గేట్ల గుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. విఎంఆర్డిఎ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, జెసి కె.మయూర్ అశోక్‌తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. విఎంఆర్డీఎ ఎస్ఈ బలరామరాజు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ: అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాలు ఆగస్టు 9 నుండి 15 వరకూ గిరిజన్ భవన్‌లో నిర్వహిస్తున్న విషయం విదితమే. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో 2024-2025 విద్యా సంవత్సరంలో 10, 12 తరగతుల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విశాఖపట్నం జిల్లా పరిధిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన గిరిజన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎపిఇపిడిసిఎల్ సిజిఎం ఎల్.మహేంద్రనాథ్, అనకాపల్లి డిఇఒ గిడ్డి అప్పారావునాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీల్లో చైతన్యం కల్పించేందుకు, ఆదివాసీ చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం విశాఖజిల్లా అధ్యక్షుడు సోనయి అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి కటారి శోభన్‌కుమార్, సభ్యులు దాలిబాబు, రామలింగం, సత్యరావు, రామ్‌నాయుడు,రామారావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కెమెరాలపై ఆఫర్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఈ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా , కెమెరాలు, యాక్సెసరీస్‌పై ఆకర్షణీయమైన ఆఫర్లను అమెజాన్ ప్రకటించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంస్థ ప్రతినిధి శ్రీకాంత్ మాట్లాడుతూ డిఎస్‌ఎల్‌ఆర్‌లు ఆధునికమైన మిర్రర్ లెస్ కెమెరాల నుండి లెన్స్‌లు ఇతర అవసరమైన యాక్సెసరీస్ సోనీ, కానన్, ఇన్ స్టా 360 వంటి ప్రముఖ బ్రాండ్స్‌లో పలు ఉత్పత్తులపై ఈ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని, అంతేకాకుండా తక్షణ బ్యాంక్ డిస్కౌంట్లు ఇంకా ఎన్నో ఆప్షన్స్‌ను కూడా ఈ సేల్‌లో పొందవచ్చునాని ఆయన తెలిపారు. ఈ డీల్స్ సేల్ ఆగస్ట్ 21 వరకు లైవ్ లో అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.



జివిఎంసి అధికారులకు అవార్డులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జివిఎంసికి చెందిన పలువురు అధికారులకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ శుక్రవారం మెరిట్ అవార్డులను అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో అదనపు కమిషనర్ డివి.రమణమూర్తి, చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఇఎన్‌వి.నరేష్ కుమార్, అదనపు కమిషనర్ ఫైనాన్స్ ఎస్ఎస్.వర్మ, చీఫ్ ఇంజినీర్ జివి.పల్లంరాజు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు కెవిఎన్.రవి, పివివి.సత్యనారాయణ రాజు ఉన్నారు.

అదేవిధంగా ఎస్‌సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.సత్యపద్మ కూడా ఈ మెరిట్ అవార్డును అందుకున్న వారిలో ఉన్నారు.

విద్యార్థి హక్కులపై యాజమాన్యం దాడి తగదు

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ: ఎయులో విద్యార్థి హక్కులపై యాజమాన్యం దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆంధ్ర యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి డి.వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయంలో ముఖ్యంగా స్వాతంత్ర దినోత్సవం సన్నాహాల్లో నాయకుల ఫోటోసెషన్లే ముందుంచే యూనివర్సిటీ యాజమాన్యం, విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ, రాజ్యాంగం కల్పించిన హక్కులను హరిస్తోందన్నారు. దీనిని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. సంఘాల కార్యకలాపాలపై పరిమితులు విధించడం ఇవన్నీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యాన్ని కలుషితం చేసే చర్యలు అన్నారు. ముఖ్యంగా వాల్ పెయింటింగ్స్ తొలగించిన యాజమాన్యం విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని అన్నారు.

విద్యార్థులపై విధించిన అణచివేత చర్యలను తక్షణమే ఉపసంహరించాలని, విద్యార్థుల హక్కులను కాపాడే విధంగా యూనివర్సిటీ పాలన తిరిగి సమీక్షించాలని తమ డిమాండ్లను స్వాగతించాలని ఆయన కోరారు.

షటిల్ బ్యాడ్మింటన్ విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : న్యూ పిఅండ్‌టి కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ పార్కులో నిర్వహించిన షటిల్ బ్యాట్మింటన్ పోటీలు డబుల్స్ విభాగంలో విన్నర్స్‌గా రాజీవ్, సూరజ్, రన్నర్స్‌గా గోపాల్ ధనరాజ్ గెలుపొందారు. సింగిల్స్ విభాగంలో విన్నర్‌గా వేణు, వినీత్ విజయం సాధించారు. 30 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో విజేతలకు మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కె.అప్పారావు, కార్యదర్శి పి.లచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ పోటీలను నిర్వహించామని తెలిపారు.

సెంట్రల్ జైలు డి-అడిక్షన్ కేంద్రంలో
పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖ కేంద్రకారాగారంలోని డి అడిక్షన్ కేంద్రంలో తాత్కాలిక నియామకాలకు అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు కోస్తాంధ్ర ప్రాంతీయ జైళ్ల శాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్, అకౌంటెంట్ కమ్ క్లర్క్, మనస్తత్వ వేత్త, సామాజిక కార్యకర్త, నర్సు(పురుష), వార్డ్ బాయ్స్, పీర్ ఎడ్యుకేటర్ ఒక్కొక్క పోస్టులకు సెప్టెంబరు 15 లోపు దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్ పోస్టుకు డిగ్రీ అర్హతతో పాటు మాదక ద్రవ్యాల నిర్మూలన సంస్థలలో మూడేళ్ళు పనిచేసిన అనుభవం, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి. అకౌంటెంట్ కమ్ క్లర్కకు అకౌంట్స్ మరియు కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు డిగ్రీపూర్తి చేసి ఉండాలి. మనస్తత్వవేత్త పోస్టుకు రెండేళ్ల అనుభవంతో సైకాలజీ పట్టభద్రులై, ఇంగ్లీషు, ప్రాంతీయ భాషలో పరిజ్ఞానం కలిగి ఉండాలని, గుర్తింపు పొందిన డి అడిక్షన్ కౌన్సిలింగ్‌లో సర్టిఫికేట్ ఆఫ్ ట్రైనింగ్ కోర్సు కలిగి ఉన్న వ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

నర్సు పోస్టుకు జిఎన్ఎం ఆర్ బిఎస్‌సి నర్సింగ్ డిగ్రీతో అర్హత కలిగిన నర్సు ఎంఎస్ఐఅడ్ఇ నిర్ణయించిన విధంగా ఏజెన్సీ ద్వారా శిక్షణ పొంది ఉండాలి. పీర్ ఎడ్యుకేటర్‌కు అక్షరాస్యతో పాటు 1 నుంచి 2 ఏళ్ళు నిగ్రహం కలిగినఉండాలి. ఆయా పోస్టులకు 21 నుంచి 35 ఏళ్ళ లోపు వయస్సు కలిగిన వారు పూర్తి వివరాలతో రిక్రూట్ మెంట్ చైర్మన్ ఆఫ్ ప్రిజన్స్, కోస్టల్ ఆంధ్ర రేంజ్, గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా, హెచ్‌పిసిఎల్ అవుట్‌లెట్ పక్కన, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా-533103 అడ్రస్‌కు దరఖాస్తు చేయాలని సూచించారు.

ప్రతిభకు నగదు ప్రోత్సాహకాలు



నగదు ప్రోత్సాహకాలు అందుకున్న విద్యార్థులతో నేతలు

ప్రజాశక్తి- ఆనందపురం : మండలంలోని గిడిజాల జెడ్‌పి ఉన్నత పాఠశాలలో టెన్త్ ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన పది మంది విద్యార్థులకు మండల వైస్ ఎంపిపి పాండ్రంకి శ్రీను, వైసిపి మండల ఉపాధ్యక్షులు కోరాడ ముసలినాయుడు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఆరుగురికి తలా రూ.పదివేలు, మరో పది మందికి చెరో రూ.ఐదు వేలు చొప్పున రూ.1.10లక్షల నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. సర్పంచ్ శినగం అప్పలరాజు, మాజీ సర్పంచ్ కోరాడ రాము, శినగం వెంకటరావు,, కోరాడ వైకుంఠం, శినగం రాంబాబు, కంది సోమనాయుడు, రాము పాల్గొన్నారు

వైసిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా అప్పలస్వామి

ప్రజాశక్తి- ఆనందపురం : వైసిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఆనందపురం మండలం పొడుగుపాలెం గ్రామానికి చెందిన చందక అప్పలస్వామి నియమితులయ్యారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల పట్ల ఆసక్తి ఉన్న అప్పలస్వామి, వైసిపి ఆవిర్భావం తర్వాత పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని,పార్టీ బలోపేతం, యువత చైతన్యానికి కృషి చేశారు.గడచిన స్థానిక ఎన్నికల్లో ఆనందపురం ఎంపిటిసి-2స్థానంలో పోటీచేసి స్వల్పతేడాతో ఓడిపోయినప్పటికీ, పార్టీపట్ల నిబద్ధతతో పనిచేశారు. తనకు పదవి రావడంతో పార్టీ అధినేత వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి, భీమిలి సమన్వయకర్త మజ్జి శ్రీనివాస్‌రావు(చిన్న శ్రీను), ఇతర నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

బహుముఖ సేవలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక కలిగొట్ల స్నిగ్ధ శ్రీ దేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్ర వారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కలిగొట్ల స్నిగ్ధశ్రీ జయంతి సందర్భంగా పేద విద్యార్థినులకు దుస్తులు, అనాధ బాలికలకు రగ్గులు, తువ్వాళ్లు, జివిఎంసి ఎంఎఫ్‌సి యుపి పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన స్టీల్ ప్లేట్లు, ఎన్ఎంఎంఎస్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ నిమిత్తం రూ 10 వేలు, లక్ష్మీ పురం జెడ్పీ హైస్కూల్ కు మెగా ఫోన్ అందించారు. హైదరాబాద్ డెంటల్ హాస్పిటల్ . వైద్యులు కె వెంకటతేజ, కెవి అపూర్వ వసుంధర పలువురికి దంత పరీక్షలు నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్ కె శ్రీరామచంద్రమూర్తి అధ్వర్యంలో టిడిపి యువ నేత గంటా రవి తేజ, ఫౌండేషన్ సభ్యులు సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాసరావు, భానోజీరావు పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

బొర్రమ్మ గెడ్డ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని అనకాపల్లి- ఆనందపురం 16వ నెంబర్ జాతీయ రహదారిలో పినగాడికి దగ్గరలో టెర్రకాన్ లేఔట్‌ని అనుకుని ఉన్న బొర్రమ్మ గెడ్డ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం గుర్తించినట్లు స్థానిక సిఐ జి.రామచంద్రరావు తెలిపారు. ఈ మృతదేహాన్ని రహదారిలో వెళ్తున్న కొంతమంది చూసి పెందుర్తి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించగా, సబ్బవరం మండలం పరిధిలో ఉండడంతో సబ్బవరం పోలీసులకు సమాచారం ఇచ్చారని తెలిపారు. స్థానిక సిఐ జి.రామచంద్రరావు, ఎస్ఐ టి.దివ్య సిబ్బందితో వెళ్లి మృతదేహాన్ని వెలికి తీసి పరిశీలించారు. మృతుడు తెలుపు రంగు టీ షర్టు, నీలం రంగు నిక్కర్ తో ఉన్నట్లు గుర్తించారు. మూడు నాలుగు రోజులు క్రితమే చనిపోయి ఉంటాడని తెలిపారు. మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు చెప్పారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

26 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి- ఆనందపురం : మండలంలోని వేములవలస పూల మార్కెట్ సమీపంలోని పాన్‌షాప్‌లో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు అందిన సమాచారంతో దాడులు చేసి 26మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ సిహెచ్. వాసునాయుడు తెలిపారు. స్థానిక ఎస్ఐ, సిబ్బంది దాడులు చేసి, మద్యంసీసాలు స్వాధీనం చేసుకుని, నిందితుడిని అరెస్ట్ చేశామన్నారు. బడ్డీలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు శుక్రవారం సీఐ సి.హెచ్. వాసు నాయుడు వారికి సమాచారం అందింది.

మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలి

వామపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సంబరాల్లో నేతలు



అనకాపల్లిలో రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి-అనకాపల్లి :కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల మధ్య మతం, కులం, ప్రాంతం పేరుతో విబేధాలు సృష్టించి ప్రజల సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడు తున్నాయని, అందుకే మరో స్వాతంత్ర్య పోరాటానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శంకరరావు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను పార్టీ సీనియర్ నాయకులు గండి నాయనబాబు ఆవిష్కరించారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం ద్వారా 200 ఏళ్ల బ్రిటిష్ వలస పాలకులను దేశం నుండి వెళ్లగొట్టామని, కాని ఆ స్వాతంత్ర్య ఫలాలు నేటికీ ప్రజలకు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వివి శ్రీనివాసరావు, అల్లు రాజు, ఈశ్వర రావు, సుభాషిణి పాల్గొన్నారు.



పరవాడలో ఐద్వా ఆధ్వర్యాన స్వాతంత్ర్య వేడుకలు

సిఐటియు ఆధ్వర్యాన

పరవాడ : లంకెలపాలెం మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద శుక్రవారం సిఐటియు ఆధ్వర్యాన 79వ స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి కోటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 78 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో పేద, బడుగు బలహీన వర్గాలు మహిళలు, కార్మికులు కర్షకుల తమ హక్కులను, స్వాతంత్ర్యాన్ని కోల్పోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, నాయకులు బొద్దపు శ్రీనివాసరావు, గోవిందు, శ్రీను పాల్గొన్నారు.


ఐద్వా ఆధ్వర్యాన

పరవాడ : పరవాడ జెఎన్ఎన్‌యుఆర్ఎం, టిడ్కో కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు పూర్తయినా నేటికీ మహిళలకు నిజమైన స్వేచ్ఛ, భద్రత అందలేదని, ప్రతి రోజూ ఏదో ఒక చోట దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐద్వా నాయకులు మన్యాల బంగా రమ్మ, తుంపాల అన్నపూర్ణ, సీత, లక్ష్మి, కనకమహాలక్ష్మి, మంగ, సునీత, సరోజినీ, బేగం, రాంబాయి, శ్రావణి, సాయి వెంకటి నాగదేవి, రాజకుమారి, సుధా, గోపాల్‌రావు, లక్ష్మీ అలేఖ్య పాల్గొన్నారు.

మధురవాడ : మున్సిపల్ కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఏడోవార్డు ద్రోణంరాజు కల్యాణ మండపం వద్ద వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంతోష్, ఆరోవార్డు మున్సిపల్ కార్యాలయం వద్ద శానిటరీ ఇన్‌స్పెక్టర్ సాయి, యూనియన్ జోన్ అధ్యక్షుడు డి.అప్పలరాజు జాతీయజెండాను ఆవిష్కరించారు.వాంబే కాలనిలో సిఐ టియు అనుబంధ గణపతి మొగదారమ్మ ఆటో రిక్షా కార్మిక సంఘం అధ్యక్షులు ఎం.రాము జెండా ఎగురవేశారు. సిఐటియు నాయకులు పి.రాజు కుమార్, ఎంవి ప్రసాద్,ఎస్ రామప్పడు, సిహెచ్ శేషు బాబు, బి రాంబాబు, యు రాజు, కె.అర్జునమ్మ, ఆర్ రవి, కె. అర్జునమ్మ పాల్గొన్నారు.

ములగాడ: జివిఎంసి 59వ వారు ములగాడ హౌసింగ్ కాలనీ డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు ఎ. ప్రశాంత్, జి రామకృష్ణ నేతత్వంలో సిఐటియు మల్కాపురం జోన్ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణమూర్తి స్థానిక లాయర్లు మళ్ల రమేష్, రాజారత్నం, స్థానిక నాయకులు భూపతి పాల్గొని త్రివర్ణ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. డివైఎఫ్ఐ మల్కాపురం జోన్ అధ్యక్షులు బూడి శ్రీను, ఆర్గనైజింగ్ సెక్రెటరీ దున్న రాజేష్, కార్యకర్తలు పి. సురేష్ ఎస్‌కె సుభాని, కుమార్, దుర్గారావు ఈశ్వరరావు, అప్పలనాయుడు, గ్రామ పెద్దలు భూపతి, ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

భీమిలి : సిఐటియు భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో చిట్టివలస, తగరపువలసలో ని పలు ఆటో స్టాండ్ల వద్ద త్రివర్ణ పతాకాలు ఆవిష్కరించారు. సిఐటియు కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకావిష్కరణలో జోన్ కార్యదర్శి ఎస్ అప్పలనాయుడు, రవ్వ నరసింగరావు, నీలాతి రాము, నమ్మి నాయుడు పాల్గొన్నారు.తగరపువలస జిఆర్ భవన్ వద్ద సిపిఐ, ఎఐటియుసి నాయకులు మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు.కానూరి రాంబాబు, సి హెచ్ నరసింహులు,కొండపు ఈశ్వర రావు పాల్గొన్నారు.



ములగాడలో జాతీయపతాకావిష్కరణలో డివైఎఫ్ఐ నేతలు

స్వాతంత్ర్యోద్యమ ఫలాలు అందరికీ అందాలి

మాజీ ఎంపీ పెనుమల్లి మధు



మాట్లాడుతున్న సిపిఎం మాజీ ఎంపీ పెనుమల్లి మధు

విశాఖ కలెక్టరేట్ : స్వాతంత్ర్యోద్యమ ఫలాలు అందరికీ అందేలా కృషి చేయాలని రాష్ట్ర విజ్ఞాన కేంద్రాల నిర్వహణ బాధ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు పెనుమల్లి మధు పేర్కొన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగంలో పేర్కొన్న ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని పరిరక్షించు కోవాలన్నారు. నేటికీ అసమానతలు కొనసాగుతున్నాయని తెలిపారు. విజ్ఞాన కేంద్రాల ఆధ్వర్యంలో సాంస్కృతిక పరిరక్షణకు, విద్యా వైజ్ఞానిక కార్యక్రమాల నిర్వహణకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు విఎస్.పద్మనాభరాజు, 78వ కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, మహిళలు, యువత పాల్గొన్నారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు



గోపాలపట్నంలో ర్యాలీలో ఎమ్మెల్యే గణబాబు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ :విశాఖ కలెక్టరేట్‌లో జరిగిన వేడుకల్లో కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వీఎంఆర్‌డిఎ కమిషనర్ కెఎస్.విశ్వనాథన్, జెసి కె. మయూర్ అశోక్ పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : ఓల్డ్ టౌన్‌లోని వైజాగ్ పటం క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని క్లబ్ గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వెయ్యి మందికి చీరలు పంపిణీ చేశారు. టిడిపి జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎంపీ శ్రీభరత్ ఎగురవేశారు. రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు పాల్గొన్నారు. కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు అక్కయ్యపాలెంలోని బ్యాంకు ప్రధాన కార్యాలయం వద్ద జెండా ఎగురవేశారు. బ్యాంకు వైస్ ఛైర్మన్ గోలి రామకృష్ణ, డైరెక్టర్లు బి.నాగేశ్వరరావు, డాక్టర్ జిఆర్‌కె.ప్రసాద్, కె.సదాశివరావు, ముఖ్యకార్యనిర్వాహణాధికారి కె.శ్యామ్ కిషోర్ పాల్గొన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్య నారాయణమూర్తి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో యూనియన్ నాయకులు పివి.సుధాకర్, డి.స్రవంత్, ఎవి.నాగేశ్వరరావు, చంద్రమౌళి పాల్గొన్నారు.

కోర్టులో జెండా రగడ

విశాఖ లీగల్ : జిల్లా కోర్టులో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రెండు జెండాలను ఆవిష్కరించారు. న్యాయవాదులు, న్యాయమూర్తులు కలిసి ఒకేచోట వేడుకలను జరుపుకునే పద్ధతికి తిలోదకాలిచ్చారు. హైకోర్టు సర్క్యులర్ ప్రకారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జెండాను ఆవిష్కరిస్తే, బార్ అసోసియేషన్, కౌన్సిల్ ప్రతినిధులు వేదికపై పాల్గొనే ఆనవాయితీ ఉంది. శుక్రవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు సాంప్రదాయాన్ని పక్కన పెట్టి జెండాను ఆవిష్కరించడంతో మనస్థాపానికి గురైన న్యాయవాదులు ప్రత్యేకంగా ఆడిటోరియం ముందు వేరొక జెండాను న్యాయవాదుల అధ్యక్షులు ఎంకే శ్రీనివాస్‌తో ఆవిష్కరింపజేశారు. గతంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా జయసూర్య ఉండేటప్పుడు ఇలాగే జరిగిందని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చేస్తే మంచిదని సీనియర్ సభ్యులు అంటున్నారు

ఎంవిపి.కాలనీ : వైసిపి జిల్లా కార్యాలయం వద్ద ఆ పార్టీ జిల్లా వాలంటీర్ల విభాగం అధ్యక్షులు పీలా ప్రేమ కిరణ్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. పార్టీ జిల్లా అధ్యక్షులు కెకె.రాజు జెండా ఎగురవేశారు. సమత కళాశాలలో జరిగిన వేడుకల్లో ఐఐఎఎం బిజినెస్ స్కూల్ డైరెక్టర్, జనరల్ ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్ జెండాను ఆవిష్కరించారు. కళాశాల డీన్ అండ్ కరస్పాండెంట్ ప్రొఫెసర్ ఎస్.విజయ రవీంద్ర పాల్గొన్నారు. ఎంవిపి రైతు బజార్‌లో జరిగిన వేడుకల్లో వినియోగదారుల సలహా కమిటీ సభ్యులు పి.భాస్కరరావు, వసంతరావు, సత్యకుమార్ పాల్గొన్నారు. మెడికవర్ హాస్పిటల్స్‌లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్. అల్లెన ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న దివీస్ ప్రతినిధులు

పెందుర్తి : జివిఎంసి 94వ వార్డు కృష్ణరాయపురం, ఎన్ఎడి కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద జాతీయజెండానుకాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బిటి మూర్తి ఆవిష్కరించారు.కాలనీ ఉపాధ్యక్షులు ఎస్.జగన్నాథరాజు, కోశాధికారి బి.అప్పారావు పాల్గొన్నారు..97వ వార్డు చిన్నముషిడివాడ వుడా లేఅవుట్ రైల్వే విహాంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద జాతీయజెండాను అసోసియేషన్ అధ్యక్షులు విన్నకోట రాము ఆవిష్కరించారు వరప్రసాద్ గోవింద్ ఎం వెంకట్రావు పాల్గొన్నారు. పెందుర్తి గౌరీ సేవా సంఘం వద్ద అధ్యక్షులు వేగి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో జాతీయజెండా ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ గారు, వేగి దివాకర్, శరగడం నరసింహమూర్తి పాల్గొన్నారు

విశాఖపట్నం : కంచరపాలెం హైవే రోడ్‌లోని గిరీష శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో కస్పాండెంట్ అనురాధ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఐదో పట్టణ సిఐ రవికుమార్ జాతీయజెండాను ఆవిష్కరించారు.

పద్మనాభం : మండల కాంప్లెక్స్‌లోని మండలపరిషత్, తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఎంపిపి కె.రాంబాబు జాతీయజెండాను ఆవిష్కరించారు. విద్యుత్ సబ్‌స్టేషన్, పోలీస్‌స్టేషన్, కస్తూర్బా పాఠశాల, ఇతర పాఠశాలల వద్ద స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. ఆటల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

పలువురికి అవార్డులు

పద్మనాభం తహశీల్దార్ కార్యాలయంలో ఎనిమిది మంది ఉద్యోగులకు తహశీల్దార్ ఆనందరావు ఉత్తమ సేవా పురస్కారాలను అందజేశారు. ఇద్దరేసి విఆర్‌ఒలు, సర్వేయర్లు, చైన్‌మెన్‌లు, ఒక్కరేసి విఐఒ, విఆర్‌ఎలు పురస్కారాలు అందుకున్నారు. మండల తహశీల్దార్‌కు జిల్లా స్థాయి ఉత్తమ ఉద్యోగిగా కలెక్టర్ నుంచి అవార్డు స్వీకరించగా, భీమిలి రెవెన్యూడివిజన్ స్థాయిలో కృష్ణాపురం, తిమ్మాపురం విఆర్‌ఒ ఎర్రిబాబు, రీసర్వే డిటి శ్రీనివాసరావు అవార్డు అందుకున్నారు. విద్యుత్‌శాఖలో నాయుడు, పద్మనాభం ఎస్ఐ జె.సురేష్, కానిస్టేబుల్ ప్రశాంత్ అవార్డులు అందుకున్నవారిలో ఉన్నారు.


కంచరపాలెంలో మాట్లాడుతున్న సిఐ రవికుమార్

సీతమ్మధార :బిజెపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, నాలుగో పట్టణపోలీస్‌స్టేషన్‌లో సిఐ, ఎస్‌ఐలు, మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ ప్రసాద్, డిటి త్రినాధరావు, 26వ వార్డు టిడిపి కార్యాలయం వద్ద కార్పొరేటర్ ముక్క శ్రావణి జాతీయ పతకాలను ఆవిష్కరించారు. పలు పాఠశాలల్లో స్వాతంత్ర్య సంబరాలు ఘనంగా జరిగాయి. 46వ వార్డులో డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో డిఎంహెచ్ఒ డాక్టర్ పి జగదీశ్వరరావు, సీతమ్మధార రైతు బజార్‌లో వేడుకలు ఎస్టేట్ ఆఫీసర్ కృష్ణమూర్తి, లంకపల్లి బుల్లయ్య కాలేజీలో కార్యదర్శి డాక్టర్ జి. మాధుకుమార్, దొండపర్తి పద్మ పూజిత వీల్స్ మార్ట్ కార్యాలయంలో సంస్థ చైర్మన్ బసవరాజు, దొండపర్తి విక్టరీ బైక్స్ సంస్థలో హరి,రాజేష్‌లు జాతీయ పతాకానిన ఆవిష్కరించారు.

తగరపువలస : చిప్పాడ, దివీస్‌లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి.భీమిలి, భోగాపురం మండలాలకు చెందిన 26 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి రూ.1.53లక్షల విలువైన బహుమతులు అందజేశారు. సంస్థ డైరెక్టర్ ఎస్ దేవేందర్, ఉపాధ్యక్షులు ఎల్వీ రమణ, జిఎం, వైఎస్ కోటేశ్వర రావు, సిఎస్ఆర్ మేనేజర్ డి సురేష్ కుమార్ పాల్గొన్నారు

భీమునిపట్నం :జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయం వద్ద జెడ్‌సి బమ్మి అయ్యప్ప నాయుడు, మండల పరిషత్ వద్ద ఎంపిపి డివిఎస్ఎస్ఎన్ రాజు, ఆర్‌డిఒ, ,తహశీల్దార్, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ డైట్, జూనియర్, డిగ్రీ కళాశాలల వద్ద సంబంధిత అధికారులు, ప్రిన్సిపాల్స్ త్రివర్ణ పతాకాలు ఆవిష్కరించారు.

తగరపువలస సాయి రవీంద్ర స్కూల్‌లో సామాజికవేత్త రాజ శేఖర్, స్కూల్ కరస్పాండెంట్ బి కృష్ణ, ప్రిన్సిపల్ వాండ్రాసి సతీష్ పాల్గొన్నారు. తగరపువలసకాంగ్రెస్ కార్మిక సంఘం కార్యాలయంలోయూనియన్ నాయకులు కైలాష్ రెడ్డి, దల్లి అప్పలరెడ్డి పాల్గొన్నారు.

ఆనందపురం : మండల పరిషత్‌లో ఎంపిపి డాక్టర్ మజ్జి శారద ప్రియాంక జాతీయజెండా ఆవిష్కరించారు. డిప్యూటీ ఎంపిడిఒ కారి బి. సత్యనారాయణ, మజ్జి వెంకటరావు, రౌతు వెంకటరావు, కోరాడ రాంబాబు, ఎంఇఒ కె. గంగరాజు. జెడ్పీటీసీ కోరాడ వెంకటరావు, పాల్గొన్నారు.

గుడిలోవ ఏక్యూజే కళాశాలలో ఐహెచ్. ఫారూక్, డాక్టర్ పి. సుధారాణి, పొడుగుపాలెంలో సర్పంచ్ చందక లక్ష్మీ, పోలీస్ స్టేషన్‌లో సిఐ చింత వాసునాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్ఐలు గంట్యాడ సంతోష్ కుమార్, పాపారావు పాల్గొన్నారు.వేములవలస ఆర్ఎంపి కార్యాలయంలో న్యాయవాది దేశాయ్‌జంగం జోషి, నీలకుండీల జంక్షన సీయోను ప్రార్థనా మందిరంలో పాస్టర్ ప్రభుదాస్,వెల్లంకి రవీంద్ర భారతి పాఠశాలలో డాక్టర్ సాయిభారతి, ఎన్. వెంకటేష్, డీన్ ఉమామహేష్, ప్రిన్సిపాల్ జ్యోతి, వేములవలస పంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబుసర్పంచ్ లంక కొండమ్మ జాతీయ పతకాలను ఆవిష్కరించి పాల్గొన్నారు. ఆనందపురం జెడ్‌పిహెచ్ఎస్‌లో హెచ్ఎం కామేశ్వరరావు, ఆధ్వర్యంలో ఎస్ఎంసి చైర్మ బంటుబిల్లి లక్ష్మి జాతీయ పతాకావిష్కరణ చేశారు.

ఆరిలోవ : విశాఖ సెంట్రల్ జైల్ పరేడ్ గ్రౌండ్‌లో జైలు పర్యవేక్షణాధికారి ఎం.మహేష్ బాబు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఉప పర్యవేక్షణాధికారులు ఎన్.సాయి ప్రవీణ్, సి.హెచ్. సూర్యకుమార్, పాల్గొన్నారు. విమ్స్‌లో డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు, జాతీయ జెండాను ఆవిష్కరించగా, ఆసుపత్రి డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, ఆర్ఎంఒ డాక్టర్ శిరీషా, ఏఒ షేక్ బాజిత్, పాల్గొన్నారు. ప్రభుత్వ బాలికల ప్రత్యేక గృహంలో పర్యవేక్షణాధికారి సి.నయోమి ఆధ్వర్యంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ రాధ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సిడబ్ల్యుసి సభ్యులు రజని, విజయలక్ష్మీ డాక్టర్ శోభారాణి పాల్గొన్నారు.

గోపాలపట్నం: స్థానిక తహశీల్ధార్ కార్యాలయంలోఎమ్మెల్యే గణబాబుపాల్గొని జాతీయ జెండాను అవిష్కరించారు. తహశీల్ధార్ రమేష్, 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, ట్రాఫిక్ సిఐ దాశరధి పాల్గొన్నారు. పాత గోపాలపట్నం నుంచి తాహశీల్ధార్ కార్యాయలం వరకు జనసేన నాయకుడు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో వంద అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. కొత్తపాలెం ప్రాధమిక పాఠశాల్లో , వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విసి ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా, సిపిఐ కార్యాలయం పోతిన సన్యాసిరావు భవనం వద్ద సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు ఏడోవార్డు ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కార్యాలయం వద్ద వార్డ్ కార్పొరేటర్ పిళ్ళా మంగమ్మ వెంకటరావు జెండా ఆవిష్కరణ చేశారు.

వేపగుంట : విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ ట్యాక్స్ ఇజ్జాడ మధుసూదనరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కళాశాల చైర్మన్ జి. సత్యనారాయణ ఆధ్వర్యంలో. ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థులు 120 మీటర్ల జాతీయ పతాకంతో భారీ ర్యాలీ చేశారు.ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్. జి.వి. ప్రదీప్ వర్మ, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ పి. ప్రసాద్ పాల్గొన్నారు.

గాజువాక.: తోకాడ సమైక్య అపార్ట్మెంట్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ చైర్మన్ మత్స్యరాజు జాతీయజెండా ఆవిష్కరించారు. అసోసియేషన్ నాయకులు ఎం వెంకటేశ్వరరావు, తౌడన్న, ఎంవి రమణ పాల్గొన్నారు. గాజువాక చైతన్య మహిళా డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ జి విజయలక్ష్మి, ప్రిన్సిపల్ చంద్రమాలక్ష్మి, కళాశాల డైరెక్టర్ కామేశ్వరి, వైస్ ప్రిన్సిపల్ జోగారావు, షీలానగర్ అప్ కీపింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అప్పారావు మాస్టారు జెండా ఆవిష్కరించారు. అధ్యక్షులు పిఎస్ఎన్ రాజు, సెక్రెటరీ వై సత్యవతి పాల్గొన్నారు. ఎపి టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాజువాక ఆటోనగర్లో అసోసియేషన్ ఆఫీసులో అసోసియేషన్ అధ్యక్షుడు కరణం కరణం కనకారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పరదేశి, ప్రధాన కార్యదర్శి సిహెచ్ వెంకటరమణ, సిహెచ్ ప్రసాద్, సిహెచ్ పాపారావు, కే హెచ్ బాబు, రమణ అంజి పాల్గొన్నారు.


జాతీయ పతాకావిష్కరణలో టెక్నికల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఓనర్స్

67వ వార్డు గాజువాక సాయిరాంనగర్ స్వామి విద్యానికేతన్‌లో భారత్ స్కౌట్స్, గైడ్స్ ఆధ్వర్యంలో స్వాతంత్ర వేడుకల్లో ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మణ స్వామి, డాక్టర్ హేమలత,కరస్పాండెంట్ పాలూరు దేవి, కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు శ్రీరామ్ మూర్తి పాల్గొన్నారు.


ఉక్కునగరం : విశాఖపట్నం విఎస్‌సిజెడ్ ప్రాంగణంలో జాతీయ జెండాను జోనల్ డెవలప్మెంట్ కమిషనర్ శ్రీనివాస్ ముప్పాళ్ళ ఆవిష్కరించారు.ఉద్యోగులకు అధికారులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత పదేళ్లలో భారతదేశ జిడిపి మూడు రెట్లు పెరిగిందని, విఎస్‌సిజెడ్ ఎగుమతులు కూడా పదేళ్లలో 77శాతం పెరిగాయన్నారు.

ప్రజాశక్తి ఆధ్వర్యాన..


జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వీరాస్వామి

గాజువాక : ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎల్ఐసి ఎంప్లాయీస్ యూనియన్ పూర్వ ఉపాధ్యక్షులు జె.వీరాస్వామి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేశారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిణామాలను వివరించారు. సబ్ ఎడిటర్ ఆర్‌కె.నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రజాశక్తి జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు కె.అప్పలనాయుడు, ఎస్.రాజేశ్వరరెడ్డి, వై.సత్యనారాయణ, అప్పలరాజు విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉక్కునగరం : దువ్వాడ విసెజ్‌లోని సినర్జీస్ క్యాస్టింగ్స్ లిమిటెడ్ కంపెనీలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. సీనియర్ ఉద్యోగి శాస్త్రి జెండా ఎగురవేశారు. గౌరవ అతిథిగా పాల్గొన్న జాహ్నవి మొవ్వా మాట్లాడారు. డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ బిఎస్ఎన్.రాజు పాల్గొన్నారు.


సినర్జీస్ కంపెనీ వద్ద మాట్లాడుతున్న ముఖ్య అతిథి జాహ్నవి

ఉత్తమ అధికారులకు అవార్డుల ప్రదానం

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలో తమ విధుల్లో ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ప్రతిభా అవార్డులను అందజేశారు.

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం



మంత్రి నుండి అవార్డులు తీసుకుంటున్న ఎస్‌పి తుహిన్ సిన్హా, జెసి జాహ్నవి, డిఆర్‌ఒ సత్యనారాయణ, ఆర్‌డిఒ షేక్ అయిషా



మంత్రి నుండి అవార్డులు అందుకుంటున్న విఎల్‌సి వసంతరావు, రైతు సాధికార సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లచ్చన్న, జిల్లా రిజిస్ట్రార్ మన్మథరావు, ఫారెస్టు ఆఫీసర్ శామ్యూల్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గోవిందరావు, ఎంఐపిఒ జివి.లక్ష్మి, గృహనిర్మాణ శాఖ పిడీ శ్రీనివాసరావు



కె.కోటపాడు ఎస్ఐ ధనుంజయ్

కె.కోటపాడు : కె.కోటపాడు ఎస్ఐ ఆర్.ధనుంజయ్ ఉత్తమ ఎస్సైగా హోంమంత్రి అనిత చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ధనుంజయను సిఐ పైడపు నాయుడు, ఏ.కోడూరు ఎస్ఐ డి.లక్ష్మీనారాయణ, పోలీస్ సిబ్బంది అభినందించారు.

అలాగే స్థానిక మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ అప్పలరాజు ఉత్తమ పరిపాలనాధికారిగా మంత్రి చేతులమీదుగా యోగ్యతా పత్రాన్ని అందుకున్నారు. అప్పలరాజును ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ ఎంపీడీవో సాంబశివరావు కార్యాలయ సిబ్బంది అభినందించారు.



చోడవరం తహశీల్దారు రామారావు

చోడవరం : చోడవరం తహశీల్దారు ఎ.రామారావు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని తురకలపూడి పిహెచ్‌సి వైద్యాధికారి డి.సంధ్యారాణి, విద్యుత్ శాఖలో పని చేస్తున్న లైన్ ఇన్‌స్పెక్టర్ కనిశెట్టి నాగఅప్పారావు అనకాపల్లిలో రాష్ట్ర హోంమంత్రి అనిత చేతులు మీదుగా అవార్డులు అందుకున్నారు.

మునగపాక : మండలంలోని ఒంపోలు గ్రామానికి చెందిన జామి సీతామహాలక్ష్మి ఉత్తమ ఆశా కార్యకర్తగా శుక్రవారం మంత్రి అనిత చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఆమెకు స్థానిక పిహెచ్సి వైద్యాధికారులు విమలగిరి, నాగలక్ష్మి, సిహెచ్ఓ దేవకాంత, వైద్య సిబ్బంది, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.



తురలకపూడి వైద్యాధికారి సంధ్యారాణి

గొలుగొండ : మండలంలోని ఏటిగైరంపేట పంచాయతీ వీఆర్వో రాజు హోంమంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. మండల ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజేంద్ర ప్రసాద్ సూపరిండెండెంట్ ఇంజనీర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఏపీవో సూర్య మణి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ డి.వి.స్వామి, సాంకేతిక సహాయకుడు ఎం.దినేష్, ఎర్రవరం ఫీల్డ్ అసిస్టెంట్ అప్పలరాజు ప్రశంసపత్రాలు అందుకున్నారు.




ఒంపోలు ఆశా కార్యకర్త సీతామహాలక్ష్మి

రోలుగుంట : ఎంపిడిఒ వి.నాగేశ్వరరావు, పంచాయతీ అధికారి కె.విజయకుమార్ డ్వామా పిడి పూర్ణిమాదేవి చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు.

నర్సీపట్నం : తహసిల్దార్ లోకవరపు రామారావు అవార్డు అందుకున్నారు.

మాడుగుల : ఎంపీడీవో పొంకి అప్పారావు, టైపిస్టు చింతల సింహాచలం హోంమంత్రి చేతుల మీదగా అవార్డు అందుకున్నారు.



బుచ్చయ్యపేట లైన్ ఇన్‌స్పెక్టర్ నాగ అప్పారావు

నర్సీపట్నం టౌన్ నర్సీపట్నం ఆర్డీవో వీవీ రమణ మంత్రి వంగలపూడి అనిత ప్రశంశాపత్రం ఒడజేశారు.

విశాఖ జిల్లాలో అధికారులకు..

సీతమ్మధార : ఎపిఇపిడిసిఎల్ సిఎండి పృధ్వీతేజ్ ఇమ్మడికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతిభా పురస్కారం లభించింది. శుక్రవారం విశాఖ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నుంచి అవార్డును, ప్రశంసాపత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సిఎండి పృధ్వీతేజ్‌ను సంస్థ ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

సీతమ్మధార : ఉద్యోగం పట్ల నిబద్ధత, సేవల్లో అంకితభావంతో విధులు నిర్వర్తింఇంచిన జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావుకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రతిభా పురస్కారం వరించింది. విశాఖ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్ నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

సీతమ్మధార : జివిఎంసి ఐదోజోన్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా విధులు నిర్వహిస్తున్న తార ప్రసన్న స్వాతంత్ర్య దినోత్సవ ప్రతిభా పురస్కారాన్ని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్‌గార్గ్ నుండి స్వీకరించారు.

ఎంవిపి.కాలనీ : విశాఖ సిటీ సెంట్రల్ క్రైం స్టేషన్ (సిసిఎస్)లో ఎఎస్ఐగా పని చేస్తున్న పెదిరెడ్డి చంద్రశేఖర్ ఇండియన్ ప్రెసిడెన్సీ మెడల్-2025కు ఎంపికయ్యారు. రాష్ట్రం నుంచి 20 మంది పోలీస్ అధికారులకు ఈ మెడల్స్ ప్రకటించగా ఉత్తరాంధ్ర నుంచి చంద్రశేఖర్ దీన్ని పొందారు. ఈ క్రమంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అతన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సిపి డాక్టర్ శంకబ్రత బాగ్చి సత్కరించి అభినందించారు. చంద్ర శేఖర్ తన సర్వీసులో ఇప్పటి వరకు 229 రివార్డులు అందుకున్నారు.

గ్రీన్ క్లైమేట్ ఎన్‌జిఒ విశాఖ నగరంలో నిర్వహిస్తున్న పర్యావరణ పరిరక్షణ సేవలను అభినందిస్తూ ఆ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జెవి.రత్నంకు మేయర్ పీలా శ్రీనివాసరావు, కమిషనర్ కేతన్ గార్గ్ ప్రశంసా పత్రం అందజేశారు.

విశాఖ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సహాయ పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వహిస్తున్న వి.శ్రీనివాసరావుకు ఉత్తమ ఉద్యోగి అవార్డును మంత్రి అనగాని సత్యప్రసాద్ అందజేశారు.



అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్

ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు

పాయకరావుపేట : పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గిడ్డి శ్రీనివాసు రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. మంగళగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనరేట్లో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్, ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ చేతుమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ మేరకు శ్రీనివాస్‌ను పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ అధికారులు అభినందించారు.



అనకాపల్లిలో విన్యాసాలు చేస్తున్న విద్యార్థినులు

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రజాశక్తి- అనకాపల్లి

జిల్లా కేంద్రం అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన 79వ స్వాతంత్ర్య దిన వేడుకల్లో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత జాతీయ పతాక ఆవిష్కరణ చేసి పోలీసు పరేడ్‌లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. మాతా శిశు సంక్షేమ శాఖ చిల్డ్రన్ హోమ్ చిన్నారులు వందేమాతరం గీతం, సబ్బవరం కెజిబివి విద్యార్థినులు, లేమర్తి ఎబిఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, జి.కోడూరు జెడ్‌పిహెచ్ స్కూల్, తాటిపర్తి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల, అనకాపల్లి గుడ్ షెపర్డ్ స్కూల్, తానాం బిసిడబ్ల్యూఆర్ స్కూల్, జూనియర్ కాలేజీ, అత్యాతాపురం కెజిబివి, కశింకోట ఐడబ్ల్యూహెచ్‌సి బాలికల పాఠశాల విద్యార్థుల ప్రదర్శన అలరించాయి. మొదటి బహుమతి మాతా శిశు సంక్షేమ శాఖ చిల్డ్రన్స్ హెూమ్ చిన్నారులు సొంతం చేసుకోగా, రెండవ బహుమతి అచ్యుతాపురం కెజిబివి, మూడవ బహుమతి కశింకోట ఐడబ్ల్యూహెచ్‌సి బాలికల పాఠశాల సొంతం చేసుకున్నాయి.

డిఆర్‌డిఎ శకటానికి ప్రథమ స్థానం

జిల్లా పోలీస్ శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, రవాణా శాఖ, వెలుగు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, పౌర సరఫరాలు, తూనికలు కొలతలు శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, రహదారులు భవనాలు శాఖలు, వ్యవసాయ పశు సంవర్థక మత్స్య శాఖ, పరిశ్రమలు శాఖ, సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, రాష్ట్ర విపత్తు స్పందన, అగ్ని ప్రమాద శాఖలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ శకటాలను ప్రదర్శించారు. మొదటి బహుమతి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, రెండవ బహుమతి జిల్లా నీటి యాజమాన్య సంస్థ, మూడవ బహుమతి రవాణా శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, పరిశ్రమలు శాఖ సంయుక్తంగా సొంతం చేసుకున్నాయి.

ఆకట్టుకున్న స్టాల్స్

విద్యుత్ శాఖ, పట్టు పరిశ్రమ శాఖ, జిల్లా విద్యాశాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం, భూగర్భ గనులు శాఖ, జిల్లా క్రీడా సాధికార సంస్థ, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ సంస్థ, లీడ్ బ్యాంకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, జిల్లా సూక్ష్మ నీటి సాగు పథకం శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేశాయి. ఉత్తమ సేవలు అందించిన 422 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.




ప్రథమ స్థానం సాధించిన అనకాపల్లి డిఆర్‌డిఎ శకటం




నర్సీపట్నం ఆర్‌డిఒ వివి.రమణ



విశాఖ డిఎంహెచ్‌ఒ డాక్టర్ జగదీశ్వరరావు



జివిఎంసి ఇఇ తారా ప్రసన్న



ఎపిఇపిడిసిఎల్ సిఎండ్ పృధ్వీతేజ్



ఎఎస్ఐ చంద్రశేఖర్,



ఎపిఆర్‌ఒ వి.శ్రీనివాసరావు

విద్యా జ్యోతి ఉపకార వేతనాలు అందజేత

ప్రజాశక్తి-పరవాడ : స్థానిక ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థినుల విద్యా ప్రగతికి తోడ్పడుతూ పరవాడ కెనరా బ్యాంక్ కెనరా విద్యా జ్యోతి పథకం కింద నగదు ప్రోత్సాహకాలు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం అందజేశారు. పరవాడ కెనరా బ్యాంక్ మేనేజర్ బి.రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 5, 6, 7 తరగతుల విద్యార్థినులకు ఒక్కొక్కరికి రూ.2,500 చొప్పున, 8, 9, 10 తరగతి విద్యార్థినులకు ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున నగదు అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ బి.రమేష్ మాట్లాడుతూ తమ బ్యాంక్ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : కెనరా బ్యాంక్ విద్యాజ్యోతి పథకం ద్వారా శుక్రవారం అచ్యుతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నలుగురు విద్యార్థులకు ఉపకార వేతనాలను బ్యాంకు మేనేజర్ వాసుదేవ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫీసర్ నరేష్ జోగారావు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో సిసి రోడ్డు పనులకు శ్రీకారం

ప్రజాశక్తి-కశింకోట : కసింకోట ఆర్టీసీ బస్టాండ్‌లో రూ.20 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం టిడిపి కూటమి నాయకులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, దాడి నాగరాజు, వేగి రామకోటి, కృష్ణ భూమి పూజ చేశారు. కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు వేయడానికి పట్టించుకునే నాధుడే కరువయ్యాడని, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చొరవతో ఈ రోడ్డుకు మోక్షం కలిగిందని తెలిపారు.

కన్నూరు వెంకటరమణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని తానాం గ్రామ సర్పంచ్ కన్నూరు దేవి భర్త, టిడిపి నాయకులు కన్నూరు వెంకటరమణ జన్మదిన వేడుకలు శుక్రవారం వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామ ప్రజలు పాల్గొని వెంకటరమణకు శుభాకాంక్షలు తెలియజేశారు. పరవాడ న్యూ ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు లాలం కృష్ణారావు, కార్యదర్శి పిఎస్.నాయుడు, గౌరవాధ్యక్షులు పి.జగదీశ్వరరావు, కసిరెడ్డి రాజు, పి.అక్కు నాయుడు, డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

పిఎసిఎస్ చైర్మన్ల బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని బుచ్చయ్యపేట, తురకలపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల త్రిసభ్య కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బుచ్చయ్యపేట పిఎసిఎస్ అధ్యక్షుడిగా మాజీ సర్పంచ్ దొంకిన అప్పలనాయుడు, డైరెక్టర్లుగా మొల్లి ఈశ్వరరావు, పెదిరెడ్ల శ్రీనివాసరావు, తురకలపూడి పిఎసిఎస్ అధ్యక్షుడిగా నీలకంఠాపురం మాజీ సర్పంచ్ కోట సత్యనారాయణ, డైరెక్టర్లుగా కందా మూర్తి, కరగాన నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు మాట్లాడుతూ పిఎసిఎస్ నూతన పాలకవర్గ సభ్యులు సభ్య రైతులకు మెరుగైన సేవలు అందించి ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, ఎంపీపీ డి.నాగేశ్వరి దేవి, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, టిడిపి మండల అధ్యక్షుడు ఎంవివి సత్యనారాయణ, సర్పంచ్ సుంకర లక్ష్మి, డిసిసిబి మాజీ డైరెక్టర్ కోరుకొండ రవికుమార్ పిఎసిఎస్ సిఇఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

11 మంది నూతన కానిస్టేబుళ్లకు సత్కారం

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఇటీవల కానిస్టేబుళ్లుగా ఎంపికైన 11 మందిని దేవరాపల్లి ఎస్ఐ వి.సత్యనారాయణ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సాలువ, జ్ఞాపికలతో స్టేషన్ ఆవరణలో శుక్రవారం సత్కరించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే తల్లిదండ్రులకు చదువు చెప్పే గురువులకు మంచి పేరు వస్తుందని చెప్పారు. తమ ప్రతిభను గుర్తించి ఇంతటి సత్కారాన్ని చేసిన ఎస్సైకు సన్మాన గ్రహీతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



కొత్తగా ఎంపికైన కానిస్టేబుళ్లను సత్కరిస్తున్న ఎస్ఐ

మహిళా సాధికారతే లక్ష్యం

స్త్రీ శక్తి పథకం ప్రారంభంలో మంత్రులు, ఎమ్మెల్యేలు
తొలిరోజు ఉచిత ప్రయాణాలు చేసిన మహిళలు



అనకాపల్లిలో ప్రారంభిస్తున్న మంత్రి అనిత, ఎమ్మెల్యే కొణతాల



మహిళకు ఫ్రీ టికెట్ అందిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి, వారు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ ఉద్దేశ్యమని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. రాష్ట్రంలోని మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేందుకు ఉద్దేశించిన స్త్రీ శక్తి పథకాన్ని ఆయన శుక్రవారం నగరంలోని మద్దిలపాలెం ఆర్టీసీ డిపోలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో వివిధ ప్రాంతాలకు ప్రయాణించే పలువురు మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్లు అందజేశారు. స్టీల్‌ప్లాంట్, కొత్తవలస, చోడవరం తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు మెట్రో ఎక్స్‌ప్రెస్ టిక్కెట్లను, నీలకంఠాపురం, పార్వతీపురం తదితర దూర ప్రాంతాలకు ప్రయాణించే వారికి ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు టిక్కెట్లను ఎంపీ ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యేలు పి.విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్‌లతో కలిసి అందజేశారు. అనంతరం మంత్రి ఎండాడ వరకు సిటీ బస్సులో ప్రయాణించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన మహిళలకు నెలకు రూ.2 వేలు నుంచి 3 వేలు వరకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో సిపి శంఖబ్రత బాగ్చి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, గండి బాబ్జి, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, సీతంరాజు సుధాకర్, ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ అప్పలనాయుడు, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

గోపాలపట్నం : జివిఎంసి 92వ వార్డు గోపాలపట్నంలో స్త్రీశక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే పి.గణబాబు ప్రారంభించారు. మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించి కూటమి ఏడాది పాలన, హామీల అమలుపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. జనసేన నాయకురాలు అంగ ప్రశాంతి, కార్పొరేటర్లు దాడి వెంకటరమణ, బొమ్మిడి రమణ పాల్గొన్నారు

ఉక్కునగరం : గాజువాక నియోజకవర్గం 87వ వార్డు వడ్లపూడి గాంధీబొమ్మ జంక్షన్ వద్ద స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణాన్ని స్థానిక కార్పొరేటర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం, జగన్ ప్రారంభించారు. గాంధీ బొమ్మ జంక్షన్ నుంచి వడ్లపూడి, కుర్మన్నపాలెం, దువ్వాడ నుండి తిరిగి గాంధీ బొమ్మ జంక్షన్ వరకు మహిళలతో ప్రయాణం చేసి జీరో టిక్కెట్ మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో లక్కరాజు సోమరాజు, సిరసపల్లి కనకరాజు, పాల్గొన్నారు

మధురవాడ : మధురవాడ ఆర్టీసీ డిపోలో స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్ సౌకర్యాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. మహిళలతో పాటు బస్సులో కొంతదూరం ప్రయాణించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జెడిసి కనక మహాలక్ష్మి, మధురవాడ డిపో మేనేజర్ సుధా బిందు, పంచకర్ల సందీప్, కార్పొరేటర్లు పిల్లా మంగమ్మ, గాడు చిన్ని కుమారి లక్ష్మి, లొడగల అప్పారావు, మొల్లి హేమలత, పి.వి. నరసింహం, కురుమిన రామస్వామి నాయుడు, గాడు వెంకటప్పుడు పాల్గొన్నారు.

అనకాపల్లి : ఎన్నికల వాగ్దానాల్లో సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, కలెక్టర్ విజయకృష్ణన్, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్రతో కలిసి అనిత ప్రారంభించారు. ముందుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రంలోని దాదాపు 2.62 కోట్ల మంది మహిళలు ప్రయోజనం పొందుతారని తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జాహ్నవి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, బిజెపి నేత ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండల కేంద్రం కె.కోటపాడులో స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని శుక్రవారం మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. మహిళలందరూ ఈ ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు జూరెడ్డి రాము, రొంగలి మహేష్, పైలా అమ్మాజీ, పూడి నారాయణమూర్తి, సబ్బవరపు రామునాయుడు కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాడుగుల : మాడుగులలో స్త్రీ శక్తి ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దేరు జలాశయ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు, టిడిపి మండల అధ్యక్షుడు నందారపు సన్యాసిరావు, కార్యదర్శి పుప్పాల రమేష్ పాల్గొన్నారు.



కె.కోటపాడులో ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు

ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతులు

ప్రజాశక్తి-పరవాడ : టిడిపి సాంస్కృతిక విభాగం అధికార ప్రతినిధి పైలా రామచంద్రరావు కుమార్తె కావ్యశ్రీ పుట్టినరోజు, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పరవాడ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన ముగ్గురు ఉత్తమ విద్యార్థులకు మొత్తం రూ.10 వేల నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతిగా రూ.5 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.3 వేలు, తృతీయ బహుమతిగా రూ.2 వేలు కావ్యశ్రీ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మీ శ్రీనివాస్, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు, నాయకులు రెడ్డి శ్రీనివాస్, కూండ్రపు సోమునాయుడు, బండారు రాజు, పైల హరీష్, పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'పది'లో ప్రతిభావంతులకు పురస్కారాలు

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది జెడ్పీ హైస్కూల్లో ఈ ఏడాది టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రతిభావంతులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థులు శుక్రవారం నగదు పురస్కారాలు అందజేశారు. 1991-92 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ప్రతి ఏటా తాము చదువుకున్న ఈ హైస్కూల్లో మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలను అందిస్తున్నారు. ఈ ఏడాది 500 పైన మార్కులు సాధించిన విద్యార్థులు సాయి కుసుమ, మమత, నోము శ్రీసత్య, లక్ష్మీ, జగన్, చంద్రికలకు నగదుతో పాటు ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎస్.ప్రసన్న కళ, ఇన్‌ఛార్జి హెచ్ఎం ఎస్వీ.సత్యనారాయణ, ఎస్ఎంసి చైర్మన్ కోవెల వెంకటరమణ, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు ఆది పోలిబాబు, భూపతి రవి, దొండా వరహాలబాబు, దాడి రవి, తెప్పల నాగేష్, పెంటకోట ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్థిక సహాయం

అచ్యుతాపురం : మండలంలోని కొండకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులకు శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన తమ్మిరాజు తిరుమలరావు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అధిక మార్కులు సాధించిన హర్షినికి రూ.3000, సీతారాం, తేజస్విని, రోజా, దేవిశ్రీ, భార్గవిలకు రూ.2000 చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గోంతిన భక్తసాయిరాం, హెచ్ఎం కె.శ్రీనివాసరావు, కెవి రమణ, విద్య కమిటీ చైర్మన్ చొప్ప కృష్ణారావు, వైసిపి నాయకుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దొంగ రమణ పాల్గొన్నారు.



పురస్కారాలు అందిస్తున్న వడ్డాది హైస్కూల్ పూర్వ విద్యార్థులు

ప్రగడ నాగేశ్వరరావుకు సత్కారం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అచ్యుతాపురంలో అచ్యుతా డిగ్రీ కళాశాలలో ఏపీ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావును కళాశాల కరస్పాండెంట్ పల్లి శేషగిరిరావు సాలువా కప్పి జ్ఞాపకం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదగా జాతీయ జెండాను ఎగరవేశారు. విద్యార్థులనుద్దేశించి నాగేశ్వరరావు మాట్లాడారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని తాళ్ళపాలెం శ్రీగాయత్రి హైస్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు వేషధారణతో అలరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బి.రామ్‌కుమార్, ప్రిన్సిపాల్ వై.నగేష్ పాల్గొన్నారు. అలాగే కన్నూరుపాలెం శ్రీగీత ప్రైమరీ, హైస్కూల్ జరిగిన వేడుకల్లో కరస్పాండెంట్ ఎస్.అన్నారావు మాట్లాడారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ముందుగా కృష్ణుడి చిత్ర పటానికి పూల మాలలు వేశారు. అనంపురం విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు.

చెయ్యి విరిగిన విద్యార్థిని ఆదుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని మోసయ్యపేట ప్రభుత్వ హైస్కూల్లో నిర్వహించిన ఆటల పోటీల్లో కిందన పడి చెయ్యి విరిగిన ఉరుము నవ్యశ్రీని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము డిమాండ్ చేశారు. చేయి విరిగి ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నవ్యశ్రీని శుక్రవారం రాము పరామర్శించారు. ఆటలాడే సమయంలో తోటి విద్యార్థులు ఆమెపై పడడంతో ఆమె చేయి విరిగిందని తెలిపారు. పేద కుటుంబానికి చెందిన ఆమెను ప్రభుత్వం ఆర్థికంగా, వైద్య పరంగా ఆదుకోవాలని ఆయన కోరారు. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేసుకునే ఆర్థిక స్తోమత లేని పేద కుటుంబానికి చెందిన 4వ తరగతి చెందిన నవ్యశ్రీకి మెరుగైన వైద్యం అందించాలని, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు



నర్సీపట్నంలో జెండా వందనం చేస్తున్న కౌన్సిలర్లు

ప్రజాశక్తి-అనకాపల్లి: జిల్లా కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి తుహిన్ సిన్హా జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. జనసేన పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, ఎఎంఎఎల్ కళాశాలలో గవర్నింగ్ బాడీ ప్రెసిడెంట్ శ్రీధరాల కృష్ణ పేర్రాజు, అనకాపల్లి ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ శ్రీనాగదేవతమ్మ వద్ద వాకర్స్ క్లబ్ ప్రతినిదులు కొణతాల జగన్నాదరావు నాయుడు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. సిపిఐ కార్యాలయం వద్ద జోనల్ కార్యదర్శి తాకాసి వెంకటేశ్వరరావు, డైట్ కళాశాలలో కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, తుమ్మపాలలో దంతులూరు దిలీప్ కుమార్ జెండాలను ఎగురవేశారు. అనకాపల్లి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పాత్రపల్లి వీరు యాదవ్ ఆధ్వర్యంలో వికలాంగులు త్రివర్ణ పతాకాలు, త్రివర్ణ దుస్తులతో త్రిచక్ర మోటార్ స్కూటీలపై ర్యాలీ నిర్వహించారు.

అనకాపల్లి రూరల్ : టిడిపి అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు జాతీయ జెండాను ఎగరవేశారు. కోట్ని రామకృష్ణ, బోడి వెంకటరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కోటవురట్ల : మండల వ్యాప్తంగా ఘనంగా జెండా పండగ వేడుకలు జరిగాయి. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసిల్దార్ తిరుమలబాబు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ అప్పలనాయుడు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రమేష్, బికె.పల్లిలో మండల టిడిపి అధ్యక్షులు లింగన్న నాయుడు జెండాలను ఆవిష్కరించారు.

పరవాడ : మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మీ శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్లో సిఐ ఆర్.మల్లికార్జున రావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పరవాడ జెడ్‌పి హైస్కూళ్లు, జూనియర్ కళాశాల, లంకెలపాలెం, పెదముషిడివాడ, ధర్మారాయుడుపేట, ముత్యాలమ్మపాలెం, చీపురపల్లి హైస్కూళ్లు, తానాం గురుకుల పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగాయి.

దేవరాపల్లి : మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు లక్ష్మీదేవి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వి.సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి పూజ్య మేఘన జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కెజిబివిలో ఎస్ఓ సిహెచ్ భువన మాధురి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన యోగ వ్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.



మాడుగులలో...

కె.కోటపాడు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, ఎమ్మార్వో కార్యాలయంలో తహసీల్దార్ భుజంగరావు, 50 పడకల ఆసుపత్రిలో సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి, ఇతర కార్యాలయాల వద్ద ఆయా శాఖాధిపతులు జెండాలను ఎగురు వేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో సాంబశివరావు, ఎంఇఒలు సత్యనారాయణ, డివిడి ప్రసాద్, అయ్యన్న విద్యాసంస్థల్లో అధినేత డాక్టర్ ఖాసీం పాల్గొన్నారు.



అనకాపల్లిలో జెండా వందనం చేస్తున్న కలెక్టర్

చోడవరం : స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, పంచాయతీ, బాలికల పాఠశాల, కె.కాలనీ తదితర చోట్ల జెండాలను ఆవిష్కరించారు. కోర్టులో న్యాయమూర్తులు, పోలీస్ స్టేషన్ వద్ద సిఐ అప్పలరాజు, సుగర్ ఫ్యాక్టరీ వద్ద ఎండి వెంకటేశ్వరరావు జెండాలను ఎగురవేశారు.

అచ్యుతాపురం : స్థానిక తహశీల్దారు, ఎంపిడిఒ కార్యాలయాల వద్ద ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి కోన సంధ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రాంబిల్లి : రాంబిల్లి జెడ్‌పి హైస్కూల్‌లో జాతీయ పతాకాన్ని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఎగురవేశారు. పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు, అధికారులు, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

కశింకోట : స్థానిక ఎంపీపీ కార్యాలయం వద్ద, తాళ్లపాలెం పిహెచ్‌సి వద్ద ఎంపీపీ కలగ లక్ష్మి గున్నయ్య నాయుడు, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ స్వామి నాయుడు, ఎస్ఐలు మనోజ్ కుమార్, లక్ష్మణరావు జెండాలు ఎగర వేశారు. సెయింట్ జాన్స్ స్కూల్‌లో డైరెక్టర్ నోబెల్ కుమార్, కరస్పాండెంట్ బి.అనురాధ, తాళ్ళపాలెం శ్రీ విజయలక్ష్మి ఆటో యూనియన్ జరిగిన కార్యక్రమంలో సీఐ స్వామి నాయుడు, సీఐటీయూ నాయకులు డి. శ్రీనివాసరావు, గాయత్రి హైస్కూల్‌లో సర్పంచ్ రెల్లి నాగయమ్మ, హైస్కూల్‌లో డాక్టర్ గల్లా రాజు పాల్గొన్నారు.



కోటవురట్లలో...

పాయకరావుపేట : మండలంలోని గజపతినగరం ఎంపిపి స్కూల్లో సర్పంచ్ గోసల అమ్మాజీ జెండా ఎగురవేశారు. వివేకానంద స్టడీ సెంటర్ డైరెక్టర్ చోడిపల్లి వెంకటేష్, తన కుమార్తె లితిక్ష చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సత్యవరం హన్నా చర్చిలో జరిగిన కార్యక్రమంలో నాసా స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ నూతలపాటి సోనీ వుడ్, గుంటపల్లి పంచాయతీ ఆఫీసు, ఎంపిపి స్కూల్లో సర్పంచ్ గెడ్డం సుజాత కన్నబాబు, పట్టణంలోని శాఖా గ్రంధాలయంలో పెంకే గోవిందు జెండా ఆవిష్కరణలు చేశారు.

బుచ్చయ్యపేట : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు జెండా ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో ప్రైవేట్ కార్యాలయాలు వద్ద జెండా ఆవిష్కరణలు జరిగాయి. తహసీల్దార్ లక్ష్మి, ఎంపీడీఓ బానోజీరావు, ఎస్ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు, వడ్డాది పంచాయితీ, ప్రభుత్వ ఆసుపత్రులలో సర్పంచ్ కోరుకొండ కామలక్ష్మి, హైస్కూల్లో చైర్మన్ కోవెల వెంకటరమణ, కేజీబీవీలో చైర్మన్ ఎడ్ల కృష్ణవేణి, బుచ్చియ్యపేటలో ఎంపిపి నాగేశ్వరీ దేవి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

సబ్బవరం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు బి.చిన్నికృష్ణ, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి, పోలీస్ స్టేషన్లో సిఐ జి.రామచంద్రరావు, లా వర్సిటీలో ఉపకులపతి ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు జాతీయ పతాకాలను ఎగురవేశారు. సబ్బవరం పంచాయతీలో సర్పంచ్ డి ప్రసాదరావు, దుర్గాంబ పిఎసిఎస్‌లో చైర్మన్ గండి దేముడు, అసకపల్లి చర్చిలో ఎంఆర్‌పిఎస్ నేత దువ్వ దుర్గాలు జాతీయ పతాకాలను ఎగురవేశారు.

మునగపాక : మునగపాక వైసిపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ కాంప్ కార్యాలయం వద్ద పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ పి.ప్రసాదరావు, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దిమ్మల అప్పారావు, గ్రామీణ యువజన మందిరం ఆవరణలో మందిర అధ్యక్షులు ఆడారి శ్రీకాంత్ త్రివర్ణ పతాకం ఎగురవేశారు.

నక్కపల్లి: 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా శుక్రవారం వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసిల్దార్ నరసింహమూర్తి, ఎంపీడీవో సీతారామరాజుల ఆధ్వర్యంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం జాతీయ జెండాను ఆవిష్కరించారు. నక్కపల్లి పిఎసిఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, ఎస్ఐ సన్నిబాబు జెండాను ఆవిష్కరించారు. స్థానిక గురుకులంలో ప్రిన్సిపల్ ఉషారాణి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శన ఎంతగానో అబ్బురపరిచాయి. వైసిపి కార్యాలయం వద్ద వైసీపీ నేత వీసం రామకృష్ణ, జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నేత బోడపాటి శివ దత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పెదబోదుగలం హైస్కూల్లో పదో తరగతి లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థికి జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంతి ఉపాధ్యాయులు సత్యదేవ శర్మ 10 వేలను బహుమతిగా అందజేశారు.

గొలుగొండ: తహశీల్దార్ పి.శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, డిప్యూటీ



గొలుగొండలో

తహశీల్దార్ చైన్లు పాల్గొన్నారు. కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వై.తారకేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు.

మాడుగుల: తహసిల్దార్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి పతాకాన్ని ఎగరవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తాళ్లపరెడ్డి రాజారాం, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎడ్ల కళావతి, మాడుగుల రావిశెట్టి జంక్షన్ రాజీవ్ గాంధీ ఇందిరా గాంధీ విగ్రహాల వద్ద నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పడాల కొండలరావు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లో సీఐ ఎల్ ఉపేంద్ర, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నారాయణరావు జెండా ఆవిష్కరణ చేశారు.

చీడికాడ: తహసీల్దార్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు డిప్యూటీ తహసిల్దార్, సీనియర్ అసిస్టెంట్ రెవిన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

నర్సీపట్నం: తహసిల్దార్ రామారావు, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, డీఎఫ్ఓ శ్యామ్యూల్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ,ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ జెండాను ఆవిష్కరించారు.

కోటవురట్ల: మాకవరపాలెం మండలంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు సర్వేశ్వరరావు, తహసిల్దార్ కార్యాలయం వద్ద వెంకటరమణ, ఇమ్మానియేల్ విద్యాసంస్థల వద్ద జీవన్ రాయ్, అవంతి విద్యాసంస్థల వద్ద ప్రిన్సిపాల్ మోహన్‌రావు జెండాను ఆవిష్కరించారు,

నర్సీపట్నం టౌన్: 26వ వార్డు గచ్చపు వీధి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొరుప్రోలు శ్రీను, ప్రధానోపాధ్యాయురాలు వెంకట మాధవి పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: అల్లూరి సీతారామరాజు సెంటర్‌లో క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో 54 అడుగుల జాతీయ జెండాను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి , కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ఆవిష్కరించారు.అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ,అల్లూరి సీతారామరాజు నడిచిన భూమిపై పుట్టడం మన అదృష్టమన్నారు. యువత కష్ణదేవపేటలోని అల్లూరి సమాధి వద్దకు వెళ్లి ఆయన చరిత్ర తెలుసుకోవాలని సూచించారు.



రాంబిల్లిలో...

ఘనంగా గణేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- నక్కపల్లి: మండలంలో ఉపమాక పంచాయతీ జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాము గణేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నక్కపల్లిలో జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన గణేష్ జన్మదిన వేడుకల్లో జనసేన పార్టీ నేత, రాష్ట్ర సివిల్ సప్లై బోర్డు డైరెక్టర్ బోడపాటి శివదత్ హాజరయ్యారు. కేక్ ని కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకేటి గోవిందరావు, ఎలమంచిలి చందర్రావు, జోగారావు, బంగారు రాజు, అర్జలి శీను, తులసీరావు, బత్తిన గోవిందు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న నాయకులు

17న పిఎసిఎస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-చీడికాడ: ఈనెల 17న ఆదివారం ప్రమాణస్వీకారం మహోత్సవము జరుగుతుందని నూతన చైర్మన్ గవిరెడ్డి జగన్నాథం తెలిపారు చీడికాడ మండల కేంద్రంలో తులసి కళ్యాణ మండపంలో తనతో పాటు ఇద్దరు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం జరుగుతుందని చైర్మన్ జగన్నాథం తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసనసభ సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి హాజరవు తారన్నారు. ఈ కార్యక్రమాన్ని నాయకులు జయప్రదం చేయాలని కోరారు.

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-గొలుగొండ: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గొలుగొండ మండలం లింగంపేట ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం వైసీపీ నాయకులు విద్యార్థులకు వైట్ డ్రెస్, వైట్ బూట్లు, ప్లాంక్స్, పౌచ్లు, డైరీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్ కుమార్, స్కూల్ చైర్మన్ కళింగల రమణ, పాసింబిల్లి మంగరాజు, గొంతిన నానీ, పరవాడ కవిలేశ్వరరావు, చేబ్రోలు మల్లేశ్వర్రావు, శేషు, సత్యనారాయణ పాల్గొన్నారు.



సామగ్రిని అందజేస్తున్న వైసిపి నాయకులు

ప్రభుత్వ రంగ సంస్థల్లో త్రివర్ణ పతాక రెపరెపలు

గవర్నర్ విందులో పాల్గొన్న బాక్సర్ మౌనిక

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: నర్సీపట్నంకు చెందిన బాక్సర్ బొంతు మౌనికకు గవర్నర్ కార్యాలయం నుండి ప్రత్యేక ఆహ్వానం రావడంతో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గవర్నర్ బంగ్లాలో ప్రముఖులకు ఏర్పాటు చేసే విందులో మౌనిక పాల్గొనారు. గవర్నర్ కార్యదర్శి ద్వారా ఆహ్వాన పత్రం అందినట్లు జిల్లా క్రీడా అధికారి ఎల్.వి. రమణ తెలిపారు. గత 5 బాక్సింగ్ సంవత్సరాలుగా శాప్ సెంటర్లో కోచ్ అబ్బు శిక్షణలో ఉన్న మౌనిక, ఇప్పటివరకు 10కి పైగా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని 1 స్వర్ణ, 2 రజత, 1 కాంస్య పతకాలు సాధించింది. 14 రాష్ట్ర స్థాయి పోటీల్లో 8 స్వర్ణ, 2 రజత పతకాలతో విశేష ప్రతిభను ప్రదర్శించింది. అనకాపల్లి జిల్లా కలెక్టర్ సిఫారసు మేరకు గవర్నర్ కార్యాలయం నుండి ఆహ్వానం వచ్చినట్లు అధికారులు తెలిపారు. కోచ్ అబ్బు మాట్లాడుతూ మౌనిక భవిష్యత్తులో దేశానికి అంతర్జాతీయ పతకాలు సాధించాలన్నారు.


బాక్సర్ మౌనిక


విడుదల అవుతున్న నీరు

పెద్దేరు నుంచి నీరు విడుదల

ప్రజాశక్తి-మాడుగుల:మండలంలోని అల్పపీడనం ప్రభావంతో వర్షాలు పడటంతో పెద్దేరు జలాశయం నీటి మట్టం ప్రమాద స్థాయి కి చేరుకుందని పర్యవేక్షణ అధికారి సుధాకర్ రెడ్డి తెలిపారు. దీంతో స్పిల్వే గేటు ద్వారా 250 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు తెలిపారు. జలాశయం గరిష్ఠ నీటిమట్టం 137 మీటర్లు కాగా జలాశయంకు 350 క్యూసెక్కులు వరద నీరు వచ్చి చేరుతుందన్నారు. ప్రస్తుతం నీటిమట్టం 136.10 మీటర్లు గా ఉందని, వర్షాపాతం 25 ఎంఎం నమోదు అయ్యిందన్నారు.



చెక్కును అందజేస్తున్న నాయకులు

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లిలో హోం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద శుక్రవారం రాజయ్యపేట గ్రామానికి చెందిన ఇరువురు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లను అందజేశారు. అనారోగ్యానికి గురైన పిక్కి లోవరాజు కు రూ.43,961 లు, తండేల దేముడు కు రూ.33,332 చెక్కులను టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ మండల శాఖ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుర్గాదేవి ఆలయం కిటకిట

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని ఉపమాక దుర్గాదేవి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చి అమ్మవారిని దర్శించు కున్నారు. ఆలయ అర్చకులు మహేష్ పూజలు చేసి, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.


పూజలు చేస్తున్న భక్తులు



మాట్లాడుతున్న రైల్వే డిఆర్ఎం లలిత్ బోహ్రా


హెచ్‌పిసిఎల్‌లో...



హిందూస్థాన్ షిప్ యార్డులో...

విశాఖలోని ప్రభుత్వ రంగ సంస్థల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్మికులను, ఉద్యోగులను ఉద్దేశించి అతిథులు సందేశాలిచ్చారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వాల్తేరు రైల్వే డివిజన్ ఆధ్వర్యంలో తాటిచెట్లపాలెంలోని రైల్వే ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. డిఆర్ఎం లలిత్ బోహ్రా జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో రైల్వే సాధించిన ప్రగతిని వివరించారు.

తూర్పు నావికాదళంలో..

తూర్పు నావికాదళంలో ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ జెండా ఎగురవేశారు. నావికాదళ బృందాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఇటీవల కాలంలో నావికాదళం సాధించిన విజయాలను ప్రస్తావించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో విశాఖలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ మిలాన్ ఉంటుందని వెల్లడించారు.

హెచ్‌పిసిఎల్ రిఫైనరీలో

హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌లో విశాఖపట్నం రిఫైనరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.రామకృష్ణన్ రిఫైనరీ ప్రాంగణంలో జాతీయ జెండా ఎగురవేశారు. పనిలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో స్రవంతి, బి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

హిందుస్థాన్ షిప్‌యార్డులో..

హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో ఇన్‌చార్జి సిఎమ్‌డి గిరిదీప్ సింగ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. హెచ్ఎస్ఎల్ ప్రగతిలో ఉద్యోగుల నిబద్ధత, కృషిని ప్రశంసించారు.

విశాఖ పోర్టులో..

అక్కయ్యపాలెంలోని పోర్టు గోల్డెన్ జూబ్లీ స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు జెండా ఎగురవేశారు. విశాఖ నగర ప్రజలకు మౌలిక సదుపాయల కల్పనకు పోర్టు కట్టుబడి ఉందని తెలిపారు. స్వచ్ఛభారత్‌లో ప్రథమ స్థానం సాధించామన్నారు.


విశాఖపట్నం పోర్టులో..

ఎన్ఎస్‌టిఎల్‌లో..

కరాస : స్వాతంత్ర సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో దేశాన్ని కాపాడేందుకు ఎన్ఎస్‌టిఎల్ ఉద్యోగులు గరిష్ఠంగా కృషి చేయాలని సంస్థ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్ అన్నారు స్వాతంత్ర వేడుకల్లో భాగంగా జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్షణరంగంలో భారత్ స్వావలంబనలో డిఆర్‌డిఒ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, భవిష్యత్ తరాలకు శాంతిని నిర్ధారించే దిశగా అడుగులు వేద్దామన్నారు.

మూడేళ్లలో వెయ్యి కోట్ల టర్నోవర్ లక్ష్యం

గాజువాక : వచ్చే మూడు సంవత్సరాల్లో విశాఖ హెచ్‌పివిపి యూనిట్‌లో రూ. వెయ్యి కోట్ల లక్ష్యాన్ని సాధిద్దామని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. సుబ్రహ్మణ్యం అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, 2024 25లో రూ.348 కోట్ల టర్నోవర్ సాధించి, ఇపుడు రూ.480 కోట్లు లక్ష్యాన్ని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.ప్రతి పౌరుడు అభివృద్ధి చెందే భవిష్యత్తు కోసం పోరాటం చేద్దామన్నారు.

ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉక్కునగరం కృష్ణ మైదానంలో ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్ పర్సనల్ సురేష్ చంద్రపాండే జాతీయజెండా ఆవిష్కరించారు..కార్యక్రమంలో ఉక్కు అధికారులు జివిఎన్ ప్రసాద్ డాక్టర్ సలీం జి పురుషోత్తమన్ సీనియర్ అధికారులు ఉద్యోగులు సిఐఎస్ఎఫ్ సిబ్బంది, వివిధ సంఘాల కార్మికనేతలు పాల్గొన్నారు.


విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో..

దీక్షా శిబిరం వద్ద స్వాతంత్ర్య వేడుకలు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: మాకవరపాలెం మండలం జి కోడూరు క్వారీని రద్దు చేయాలని నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద దళిత రైతులు నిరాహార దీక్షలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా 24వ రోజు శుక్రవారం దీక్షా శిబిర వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను దళిత రైతులు నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొట్టా నాగరాజు మాట్లాడుతూ,అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద పెద్ద జాతీయ జెండాను ఎగరవేశారని, దళిత రైతులు రాయి క్వారీ రద్దు చేయాలని 24 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నా కనీసం పట్టించుకోలేదన్నారు.దళిత రైతుల భూములను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడున్న సహజ వనరులను, సంపదను, తాగే నీరును కులుషితం చేసి ఆర్థికంగా డబ్బున్న ఒకరిద్దరికే దోచిపెట్టడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. సిపిఎం నాయకులు చిరంజీవి మాట్లాడుతూ, క్వారీని రద్దు చేయకుంటే అమరావతి అసెంబ్లీ గేటు వద్ద ఆందోళన చేయాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, అధికారులు స్పందించి దళిత రైతుల భూములు వద్ద ఉన్న రాళ్ల క్వారీని రద్దుచేసి, న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన ఐక్యవేదిక నాయకులు కొల్లు గంగాధర్, దళిత రైతులు అప్పారావు, పెంటయ్య, నాగభూషణం, లోవరాజు, చిరంజీవి మరియు మహిళలు,చిన్నారులు పాల్గొన్నారు.


జెండాలను పట్టుకుని నిరసన చేపడుతున్న దళిత రైతులు, నాయకులు

టెన్త్ ఉత్తమ విద్యార్థులకు నగదు అందజేత


నగదును అందజేస్తున్న పరదేశి

ప్రజాశక్తి-రావికమతం:రావికమతం మండలం కొత్తకోట గ్రామంలోని పెంటపాటి సూర్యారావు మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-25లో టెన్త్ చదివి ఉత్తమ ఫలితాలు విద్యార్థులకు నగదను ప్రోత్సాహకాలను అందజేశారు. ఎక్కలదేవి చెల్లయ్య ఫౌండేషన్ ద్వారా కుమారుడు ఎక్కలదేవి పరదేశి (రిటైర్డ్ మెరైన్ ఇంజినీర్), పూర్వ విద్యార్థి టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన మెదటి, ద్వితీయ, తృతీయ విద్యార్థులకు రూ. 5వేలు, రూ.4,500, రూ. 4వేలను ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. అలాగే కీర్తిశేషులు జాలిపర్తి సుజనమ్మ (రిటైర్డ్ హెచ్‌వి,హెల్త్‌డిపార్ట్‌మెంట్) జ్ఞాపకార్థం కుమారుడు జాలిపర్తి నిరంజన్‌బాబు (పోలీస్ శాఖ) టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన మొదటి, ద్వితీయ, తృతీయ విద్యార్థులకు రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలను గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు. వీరు ఇరువురితో పాటు పాఠశాల స్థల దాతలు పెంటపాటి సూర్యారావు మనమల్లు అశోక్, భగవాన్‌లను పాఠశాల హెచ్ఎం జెజె రాజ్‌కుమార్, విద్యా కమిటీ ఛైర్మన్ దుప్పట్ల శ్రీనివాసరావు శాలువాతో సత్కరించారు. గ్రామ పెద్దలు వీరిని అభినందించారు. ఈ దాతలను ఆదర్శంగా తీసుకుని పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని హెచ్ఎం కోరారు.


నగదును అందజేస్తున్న నిరంజన్‌బాబు